కళాశాల తెలుగు విభాగం 2017, డిసెంబరు 16వ తేదీన నిర్వహించిన
జాతీయ సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాల సంకలనం

# సాహిత్య కౌముది



ISO 9001-2008 Certified Institution

Re-Accredited by NAAC with 'A' Grade
NIRF - 92nd rank (All India)

Estd. 1965

## KAKARAPARTI BHAVANARAYANA COLLEGE

(Autonomous)

A college with potential for Excellence (CPE-UGC)

(Sponsored by : S.K.P.V.V. Hindu High Schools Committee) Kothapet, VIJAYAWADA-1

Website : www.kbncollege.info, www.kbncollege.ac.in

E-mail : info@kbncollege.ac.in

# సాహితీ కౌముది
(గోష్ఠీపత్రాల సంకలనం)

# Sahitee Koumudi
(A compilation of research papers)

ISBN : 978–81–929554–4-5

Copy rights reserved with publisher

**First Edition :** December, 2017

**Copies:** 120

**Publisher**
Dr V.Narayana Rao,
Principal, K.B.N College, Vijayawada

**Layout & title**
Venkat Gaddala

**Printer**
Sri Surya Graphics,
Gandhinagar, Vijayawada

**For Copies**
Dr J.V.Chalapathi Rao,
Head, Department of Telugu,
K.B.N College, Vijayawada

## లోపలి పేజీల్లో...


1. శేషేంద్ర కవితా ప్రస్థానం ........ 16
- ఆచార్య గోగినేని యోగప్రభావతీ దేవి

2. సామాజిక వచన కవిత్వానికి కవిరాజు 'సరికొండ నరసింహరాజు' ........ 18
- ఆచార్య కె.సత్యనారాయణ

3. హృదయాలను స్పందింపజేసే 'మైనపు బొమ్మలు' ........ 20
- డా. ఇరపని మాధవి

4. గూటూరి కవితా స్పందన ........ 22
- ఆచార్య మన్నవ సత్యనారాయణ

5. కవిత్వ రీతిపై కాళోజీ 'ఈప్స' ........ 24
- డా॥ ఎస్.వి. కృష్ణారావు

6. ఛందో బంధనాలను ఛేదించిన వచనకవిత ........ 26
- డాక్టర్. రెంటపల్లి. రవీంద్రభాస్

7. వచనా కవితా ప్రపంచం-అబ్బూరి ఛాయాదేవి ........ 28
- డా॥ పి. ఉష

8. ఎండ్లూరి 'గోసంగి' దీర్ఘకావ్యం- దళిత వచన కవిత్వంలో మైలురాయి
- డా. కె. సురేశ్ కుమార్, మరియు డా. సి.హెచ్. కిషోర్ ........ 30

9. ముస్లిం మైనారిటీ వచన కవిత్వం-పర్యావరణం-దేశభక్తి
- షేక్.ఖాదర్ మస్తాన్ ........ 32

10. తెలుగు వచన కవిత్వాన నూతన ప్రక్రియలు
- మెంటే రాణిరత్నకుమారి ........ 34

11. వచన కవిత - సమకాలీనత
- డాక్టర్ డి.ఆర్.శర్మ మరియు డాక్టర్ కె.రామకృష్ణ ........ 36

12. శేషేంద్ర దృష్టిలో సామాజిక సృష్టి
- డా. జాడ సీతాపతి రావు ........ 28

13. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి'-సామాజికత
- డా. పి.వి.లక్ష్మణరావు ........ 40

14. తెలుగులో సామయిక కవిత్వం
- డా.టి.జాన్ కిరణ్ బాబు ........ 42

15. వచన కవిత్వంలో స్త్రీ చైతన్యం
- డా. వెంకటేశన్ పూజారి ........ 44

✓16. అధివాస్తవిక కవిత్వం
డా. కె.వి.శాంత కుమారి ........ 46

17. ఆధునిక తెలుగు సాహిత్యాన వచన కవితా వికాసము
- పి. కుసుమ్ కామేశ్వరి ........ 48





ISBN : 978-81-929554-4-5

# అధివాస్తవిక కవిత్వం

డా. కె.వి.శాంత కుమారి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ

బ్రిటీష్ వారి రాక రెండు ప్రపచ యుద్ధాలు, స్వాతంత్ర్యోద్యమం, గాంధీ ప్రభావం వంటివి నవ్య కవిత్వానికి ప్రేరణ శక్తులుగా నిలిచాయి. 20 వ శతాబ్దంలో నవ్య కవిత్వంలో కుడా అతినవ్యకవితాధోరణులు ప్రారంభమయ్యాయి. 1940 ప్రాంతంలో శ్రీశ్రీ, నారాయణబాబు, పట్టాభి మొదలైనవారు ఈ ధోరణులకు పునాదులు వేశారు. ఫ్రెంచ్, ఇంగ్లీషు కవిత్వాలలో వెలువడిన విచిత్ర కవితా ధోరణులను వీరు అనుసరించారు.

ఇంగ్లీషు లో కాల్పనిక కవులనే కాక 20వ శతాబ్ది కవుల రచనలని కూడా వీరు కూలంకషంగా చదువుకున్నారు. టి. యస్. ఇలియట్, ఎజ్రా పౌండ్, ఆడెన్, సిట్వేల్, బార్కర్, కమిన్స్ వంటి నవ్య కవుల రచనల్ని చదివి వారు చేసిన ప్రయోగాలకు సమ్మోహితులయ్యరు. ఇది అతి నవ్య ధోరణులకు దారితీసింది. ఈ ధోరణులకు ప్రధాన ఆధారం ఫ్రాయిడ్ మనోవిశ్లేషణా శాస్త్రం. ఇలియట్ నగర జీవన చిత్రణా విధానం. ఆడెన్, హాప్కిన్ వంటి చమత్కార ఛందో రీతులు వంటివి శ్రీశ్రీ, నారాయణబాబు, పట్టాభి, ఆరుద్ర మొదలైన వారిలో అతినవ్య కవితాధోరణులకు ప్రేరణ కలిగించాయి. ఈవిధంగా ఆధునిక కాలంలో అనేక అతినవ్య ధోరణులు బయలుదేరాయి.వాటిలో పరిధిననుసరించి అధివాస్తవిక వాదం గురించి వివరించడమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

**అధివాస్తవిక వాదం**

మొదటి ప్రపంచ యుద్ధం ప్రపంచాన్నికలవర పరచింది. అంతర్యుద్ధం, నిరుద్యోగం వంటి సమస్యలని పరిష్కరించలేకపోవటంతో విప్లవం రెక్క విప్పుకుంది. ఈ పరిస్థితుల్లో మేధావులు ప్రపంచంపై తిరుగుబాటు మొదలుపెట్టారు. అసలు యుద్ధానికి బూర్జువా వర్గమే కారణమని వారు భావించారు. బూర్జువా వర్గం నిర్మించిన సిద్ధాంతాల్ని, వారి సంస్కృతిని నాశనం చేయాలనే తలంపు కలిగింది. ఈ తిరుగుబాటు వల్ల పాత సిద్ధాంతాలు మారలేదు కానీ కొత్త ఉద్యమాలకు స్వాగతం లభించింది. ఈ ఉద్యమానికి ఎపోలినెర్ మార్గదర్శకుడు. ఇతని రచనలలో అధివాస్తవిక కవితాధోరణులు ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఈయనను సర్రియలిజంకు నిర్మాతగా చెబుతారు.

ఫ్రాయిడ్ చెప్పిన చేతన, ఉప చేతన, అచేతనఈ మూడు అవస్థలనీ ఆధారం చేసుకుని కవితలు రాశారు. ఉపచేతనలో మానవుడు తన కోరికల కొక రూపునిచ్చి స్వాప్నికావస్థలో విశృంఖలంగా ప్రవర్తిస్తాడని ఫ్రాయిడ్ అంటారు. పైకి చెప్పలేని భావాలను స్వేచ్ఛగా, నిరాఘాటంగా చెప్పవచ్చునే నమ్మకాన్ని ఈ ఫ్రాయిడ్ సిద్ధాంతం కలిగించింది. అందువల్లనే సమాజాన్ని అన్ని కోణాలనుంచీ దర్శించి విశృంఖలత్వాన్ని తమ రచనల్లో ప్రదర్శించారు. ఈ సర్రియలిజం మొదట చిత్ర కళతో మొదలైంది. తరువాత సాహిత్యం వరకూ ఎదిగింది.

సర్రియలిస్టులందరూ ప్రధానంగా సాంప్రదాయబద్ధంగా వస్తున్న నిర్మాణాత్మక రచనల్ని, వ్యాకరణాన్ని, పద ప్రయోగాన్ని, ఛందస్సుమొదలైనవాటిని తిరిస్కరించడమే కాకుండా సౌందర్యరహితమైన దృశ్యాల్ని చిత్రించారు.విప్లవ శంఖారావంతో తెలుగు కవులు పాశ్చాత్య దేశాల వైపు దృష్టి సారించి సాంప్రదాయ ధిక్కారం చేశారు. అందులో సర్రియలిజం ఒకటి. దీనిని ఎక్కువగా అభ్యుదయ కవులు అనుసరించి నవ్య కవితలు సృష్టించి సంచలం కలిగించారు. వీరిలో శ్రీశ్రీ, నారాయణబాబు, పట్టాభి, ఆరుద్ర, శిష్ట్లా ముఖ్యులు.



ISBN : 978-81-929554-4-5

# అధివాస్తవిక కవిత్వం

'అపస్మారక మనస్సు నుండి స్వప్నలోక రహస్యాలను సంగ్రహించడానికి చేసే ప్రయత్నమని సర్ రియలిజం ను నిర్వచింపవచ్చు' నని శ్రీశ్రీ అన్నారు. (1939 ఫిబ్రవరి, భారతి)

మార్క్స్ ఫ్రాయిడ్ వీరికి ఆరాధ్య దేవతలు. వారి వాక్కే వీరికి ఆధారమైనది. 'వ్యక్తావ్యక్తం అవగతం చేసుకునేందుకు అనాది నుంచి వస్తున్న సంప్రదాయాలు నీతి, తర్కం, హేతువాదం, అన్నీ కూడా విసర్జించాలని ఘోషి0చారు'. ఆ ఘోషలో చాకలాడు,సంత బయలు, కుక్క, గాడిద, కుళ్ళు కాలువ మొఎవి అన్నీ కవితా వస్తువయ్యాయి. అధివాస్తవిక వాదులు ఆధునిక కవితపై పెత్తనం చలాయించాలని నిరీక్షించారు. కాని సాధ్య0కాలేదు. అనుచరులు చేరలేదు. దానితో ఈ కవిత ఆగిపోయింది. తెలుగులో అధివాస్తవిక కవితలు రాసిన వారిలో శ్రీశ్రీ, నారాయణబాబు ప్రముఖులు.అధివాస్తవికతలో వాస్తవికత గర్భితమై వుంటుంది.

నారాయణబాబు రాసిన గేదిపెయ్యిలో 'నీనోటిని గడ్డి పరక వ్యక్తావ్యక్తంలో నా భావం' అంటూ కవి తనకు గేదేపెయ్యికి వున్నా సామ్యవైషమ్యాలని వితర్కించుకుంటాడు. పట్టాభి శబ్దాల్లోనే కాకుండా అచ్చులో కూడా చమత్కారాన్ని చూపించారు. శార్వరి ఇంగ్లీష్ అంకెల్లో కొన్నిటిని ఉపయోగించి ఉచ్చారణ ద్వారా తెలుగు పదాలు సృష్టించారు.

అపాయం 3తుంది
6 బైటపడుకొన్న ప్రదేశం
ఆరుద్ర త్వమేవాహం లో
ఈ కాంతను చెరపట్టగ
రాకాసులు తలపెట్టిరి

ఈ అధివాస్తవికతా కవిత్వంలోని భావం ఒకంతట అర్థం కాదు. అందుకే ఇది కేవలం శబ్దాడ0బరంగా పరిగణించబడింది. అందుకే పాఠకులు గాభరాపడ్డారు.అందుకే దీనిని సామాన్యులు వెర్రికింద జమ కట్టారు. దానితో ఈ కవిత్వం మూల పడింది.


ISBN : 978–81–929554–4–5

# సాహితీ కౌముది

కళాశాల తెలుగు విభాగం 2017, డిసెంబరు 16వ తేదీన నిర్వహించిన
జాతీయ సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాల సంకలనం




**KAKARAPARTI BHAVANARAYANA COLLEGE**
(Autonomous)
Website : www.kbncollege.info, www.kbncollege.ac.in
E-mail : info@kbncollege.ac.in



ISBN 978-81-929554-4-5
9 788192 955445 >